ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -164 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం19 సెప్టెంబర్ 2025

# జీఎస్టీ 2.0 తో మరిన్ని ఫలాలు

## అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు

### జిఎస్టీ సంస్కరణలు స్వాగతీస్తూ అసెంబ్లీ తీర్మానం

**140 కోట్ల మందికి మేలు జరుగుతుంది -ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం**



అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధానమ్యని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. మిగతాది 2లో...




## జిఎస్టీ సంస్కరణలకు ఎపి తొలి మద్దతు

ప్రజలకు మేలు కలిగించాలన్నదే లక్ష్యం

సంస్కరణలతో ప్రజల ఆదాయం మెరుగవుతుంది

శాసనభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్




# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

**ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు**

**ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు**

**ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ**

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతామిగతాది 2లో...

# మండలి నుంచి వైసీపీ వాకౌట్...

**మంత్రుల తీరుపై బొత్స ఫైర్**

**మంత్రుల సమాధానాలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయన్న బొత్స**

**మంత్రి ఆనం తీరుపై తీవ్ర అసంతృప్తి**

**మంత్రి పదవికి ఆనం రాజీనామా చేయాలని డిమాండ్**



అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** ఏపీ శాసనమండలిలో మంత్రులు ఇస్తున్న సమాధానాలు అత్యంత బాధ్యతారహితంగా ఉన్నాయని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ముఖ్యంగా దేవాలయాల భద్రతకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి వ్యంగ్యంగా బదులిచ్చారని,మిగతాది 2లో...

# కరేడు భూములు బలవంతంగా లాక్కోవడంలేదు

ఇండోసోల్ పరిశ్రమ భూసేకరణపై మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరణ

రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకోవడం లేదని స్పష్టీకరణ

ఎకరాకు రూ. 20 లక్షల పరిహారం పెంచడంతో రైతుల అంగీకారం

స్వచ్ఛందంగానే భూములు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారని వెల్లడి




# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

**ఏకకాలంలో 20 చోట్ల పెద్ద ఎత్తున తనిఖీలు**

**సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి దగిన ఇడి**




అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**రూ. 3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, దిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది.మిగతాది 2లో...

# అసెంబ్లీ 8 రోజులే



అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పనిదినాలను 8 రోజులకు కుదించారు. దీంతో ఈనెల 27 వరకు సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు 10 రోజుల పాటు- నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో తొలుత నిర్ణయించారు. కానీ, ఆ తర్వాత 8 రోజులకు కుదించారు. రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరగనుంది. సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా, 9 అంశాలను భాజపా ప్రతిపాదించింది. ప్రశ్నోత్తరాలతో పాటు- జీరో అవర్‌లోనూ మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారు ?

**పేదల ఇళ్ల పట్టాల రద్దు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు**

అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది పేదలకు ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి ఉన్నవాటిని లాక్కునే 'రద్దుల ప్రభుత్వం' మిగతాది 2లో...



# దేవాలయాల బోర్డులకు కొత్త ఛైర్మన్లు !

**టీటీడీ సలహా కమిటీలకు కొత్త అధ్యక్షులు**

**ఉత్తర్వులు జారీ చేసిన కూటమి ప్రభుత్వం**



అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక నియామకాలు చేపట్టింది. రాష్ట్రంలోని పలు ప్రముఖ దేవాలయాల పాలకమండళ్లకు కొత్త ఛైర్మన్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నడిచే వివిధ నగరాల్లోని స్థానిక సలహా కమిటీలకు (లోకల్ అడ్వైజరీ కమిటీ) కూడా కొత్త అధ్యక్షులను నియమించింది.మిగతాది 2లో...

# దసరా ప్రయాణికులకు శుభవార్త

## 7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి

హైదరాబాద్,**సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది.మిగతాది 2లో...




# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

## తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

హైదరాబాద్, **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు మిగతాది 2లో...



# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

**(మొదటి పేజి తరువాయి)**
వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు




బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

**(మొదటి పేజి తరువాయి)**
ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏకకాలంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలలోని 20 ప్రాంతాల్లో దాడులు జరిగాయి. మద్యం కుంభకోణం నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. లిక్కర్ స్కాంలో ఉన్న నిందితుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు జరిగాయి. నకిలీ ఇన్వాయిస్‌లు, పెంచిన మద్యం ధరల వెనుక భారీ స్కాం జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చి.. 12 మందిని అరెస్టు చేసింది.ఏపీ మద్యం కుంభకోణం మొత్తం విలువ రూ. 3,500 కోట్లుగా ఈడీ అంచనా వేసింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, పెంచిన బిల్లుల ఆధారంగా కిక్ బ్యాక్‌లు చెల్లింపులు జరిగాయని దర్యాప్తులో బయటపడింది. పలు కంపెనీలు, మద్య వ్యాపారాలకు సంబంధించిన కీలక వ్యక్తులు ఈ స్కాంలో ప్రమేయం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తోంది. ఫ్రంట్ కంపెనీలు ద్వారా డబ్బు లావాదేవీలు జరిగాయని ఈడీకి ఆధారాలు లభించాయి. కిక్ బ్యాక్‌ల కోసం తప్పుడు ఖర్చుల చూపులు, మేనిప్యులేటెడ్ బిల్లులు వాడారని ఆరోపణలు ఉన్నాయి. నిందితుల ఇళ్లు, ఆఫీసులు, గోదాములు, సంబంధిత అకౌంటింగ్ సంస్థల ప్రాంగణాల్లో శోధనలు జరుగుతున్నాయి.ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ రిపోర్టులు, ఐటీ- శాఖ సమాచారం ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. కుంభకోణంలో రాజకీయ సంబంధాల కోణాన్ని కూడా పరిశీలిస్తోంది. ఈడీ దాడుల్లో పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు-, డిజిటల్ డేటా, లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. హవాలా మార్గంలో సుమారు వందల కోట్ల సొమ్ము తరలింపులు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ దాడులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఈ కేసుకు సంబంధించిన ఇప్పటికే పలువురు నిందితులు.. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు అరెస్ట్ అయి.. బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సైతం బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఆ క్రమంలో చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు గురువారం ముమ్మర దాడులు నిర్వహించారు. దాదాపు 10 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు- తెలుస్తోంది. ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ఆస్తులపై ఈడీ దృష్టి సారించినట్లు- సమాచారం. మద్యం వ్యవహారంలో పొందిన ముడుపులను షెల్ కంపెనీలకు పంపిన తద్వారా నల్ల ధనాన్ని వైట్‌గా మార్చారంటూ ఇప్పటికే రాజ్ కసిరెడ్డిపై సిట్ నిగ్గు తేల్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి.. సిట్ నుంచి
ఈడీ సీనియర్ అధికారులు అందుకు సంబంధిందచిన సమగ్ర సమాచారాన్ని మూడు రోజుల క్రితమే తీసుకున్నట్లు- తెలుస్తోంది. మొత్తం 23 సూట్ కేసు కంపెనీలలో జరిగిన లావాదేవీలపై ఈడీ ఈ సందర్భంగా దృష్టి సారించినట్లు- తెలుస్తోంది. అలాగే ఇప్పటి వరకు సిట్ దాఖలు చేసిన చార్జిషీట్‌లోని నిందితుల ఆస్తులు, కంపెనీలపై సైతం ఈడీ దృష్టి సారించింది. అదే విధంగా హైదరాబాద్‌లో సిట్ స్వాధీనం చేసుకున్న రూ. 11 కోట్ల నగదు వివరాలను సైతం ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తోంది. ఈ దాడులు సమయంలో ఎప్పటికప్పుడు సిట్ అధికారులతో సంప్రదిస్తూ.. తమకున్న సందేహాలను ఈడీ అధికారులు నివృత్తి చేసుకుంటున్నారని సమాచారం. తిరుపతి, హైద్రాబాద్‌లోని మరి కొన్ని కంపెనీలపై కూడా ఈ దాడులు చేసేందుకు మరిన్ని బృందాలు ఇప్పటికే ఢిల్లీ నుంచి బయలు దేరినట్లు- తెలుస్తుంది. అందుకోసం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరుపతిలో పలు బృందాలు ఎదురు చూస్తున్నాయి

# జీఎస్టీ 2.0 తో మరిన్ని ఫలాలు

**(మొదటి పేజి తరువాయి)**
ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## జిఎస్టీ సంస్కరణలకు ఎపి తొలి మద్దతు

### శాసనభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

: రాష్ట్ర ఆదాయాలకు ఇబ్బందిగా ఉన్నా జిఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీనే అని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. జీఎస్టీ పన్నుల నూతన విధానం ద్వారా ప్రజలకు మేలు చేసే విధానం మంచిదని.. దీనివల్ల దేశం స్థిరమైన వృద్ధి పెరుగుతోందని చెప్పుకొచ్చారు.జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తీర్మానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటనను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్టీ మండలి 56వ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలను కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ ఆమోదించారని గుర్తుచేశారు. ఇది ప్రజలు, ఆర్థిక వ్యవస్థకు చాలా లాభదాయకని నొక్కిచెప్పారు. వ్యవసాయ పనిముట్లు-, యంత్రాల రేట్లు తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పాలు, పెరుగుపై పన్ను 5శాతం నుంచి సున్నా శాతానికి అలాగే నిత్యావసరాల ధరలు చాలా వరకూ 18 నుంచి 5శాతానికి తగ్గుతున్నాయని గుర్తుచేశారు. సిమెంట్‌పై పన్నును 28 నుంచి 18కి తగ్గించారని తెలిపారు. అత్యవసర మందులపై జీఎస్టీ పన్ను లేకుండా చేయడం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ద్వారా ప్రజల చేతిలో సంపద పెరిగి వస్తువుల వాడకం పెరుగుతుందని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. జీఎస్టీ విషయంలో అన్ని వాణిజ్య, వ్యాపార సంఘాలు అంగీకారం తెలిపినందుకు ఏపీ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు చెబుతున్నట్లు- పేర్కొన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ ఏఏ బెనిఫిట్స్ జీఎస్టీ సంస్కరణల ద్వారా అమలు అవుతాయో తెలియజేయాల్సిన అవసరం కూడా ఉందని నొక్కి చెప్పారు పవన్. పరస్పర అవగాహనతోపాటు- మీడియా వేదిక ద్వారా ప్రజలకు లాభాల గురించి తెలియజేయాలని కోరారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారు ?

**(మొదటి పేజి తరువాయి)**అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు.గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? వారి ఉసురు పోసుకుంటారా?" అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం వివరాలను జగన్ వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71.8 వేల ఎకరాల భూమిని సేకరించి, 31.19 లక్షల మంది పేద మహిళలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందించామని గుర్తుచేశారు. కేవలం భూమి కొనుగోలుకే రూ. 11,871 కోట్లు ఖర్చు చేశామని, ఈ స్థలాల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువే ఉంటుందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో పట్టా విలువ రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఉందని తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో ఇళ్ల స్థలాల కోసం ఎక్కడా ధర్నాలు, ఆందోళనలు కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణంలోనూ తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని జగన్ తెలిపారు. మొత్తం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, రాష్ట్రంలో 17,005 కొత్త కాలనీలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. కరోనా వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కూడా, తమ ఐదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 12న ఒకే రోజు 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్ర సృష్టించామని, చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి ఘనత సాధించారా అని ప్రశ్నించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని, ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదా అని నిలదీశారు.

# ఏపీలో ప్రముఖ దేవాలయాల బోర్డులకు కొత్త ఛైర్మన్లు

**వివిధ దేవాలయాల బోర్డులకు ఛైర్మన్లు వీరే...!**

1. శ్రీ భ్రమమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం  పోతుగుంట రమేశ్ నాయుడు
2. శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా  కొట్టె సాయిప్రసాద్
3. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం  వి. సురేంద్ర బాబు (మణి నాయుడు)
4. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి  బొర్రా రాధాకృష్ణ (గాంధీ)
5. శ్రీ వెంకటేశ్వర ఆలయం, వాడపల్లి  ముదునూరి వెంకట్రాజు

**టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీలకు అధ్యక్షులు**

1. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్  ఏ.వి. రెడ్డి
2. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, హిమాయత్‌నగర్, హైదరాబాద్  నేమూరి శంకర్ గౌడ్
3. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, బెంగళూరు  వీరాంజనేయులు
4. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, ఢిల్లీ  ఏడుగుండ్ల సుమంత్ రెడ్డి
5. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, ముంబై  గౌతమ్ సింఘానియా
6. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, విశాఖపట్నం  వెంకట పట్టాభిరామ్ చోడే

# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

**(మొదటి పేజి తరువాయి)**
లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్టను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రెనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు.

# మండలి నుంచి వైసీపీ వాకౌట్...

**(మొదటి పేజి తరువాయి)**
దీనికి నిరసనగా తాము సభను బహిష్కరించామని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తెలిపారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తిరుపతి, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దురదృష్టకర ఘటనలపై తాము ప్రశ్న అడిగితే, ప్రభుత్వం సూటిగా సమాధానం చెప్పలేదని బొత్స విమర్శించారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన విషయంపై కూడా హుందాతనం లేకుండా మాట్లాడారని మండిపడ్డారు. దేవాలయాల విషయంలో నిర్లక్ష్యంగా సమాధానమిచ్చిన సంబంధిత మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి దేవుడి పట్ల, భక్తుల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటనతో స్పష్టమైందన్నారు.ఇదే కాకుండా ఇతర అంశాల్లోనూ మంత్రుల వైఖరి ఇలాగే ఉందని బొత్స ఆరోపించారు. 50 ఏళ్లకే పింఛను ఇస్తామన్న హామీ గురించి అడిగితే సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు, కల్తీ మద్యం, బెల్ట్ షాపులపై అడిగిన ప్రశ్నలకు కూడా డొంకతిరుగుడు సమాధానాలు చెప్పారని దుయ్యబట్టారు. రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులపై చర్చిద్దామన్నా ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. మండలిలో జరిగే చర్చలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలి కానీ, ప్రస్తుత ప్రభుత్వంలో ఆ పరిస్థితి కనిపించడం లేదని బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

# కరేడు భూములు బలవంతంగా లాక్కోవడంలేదు

**ఇండోసోల్ పరిశ్రమ భూసేకరణపై మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరణ**

అమరావతి **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కరేడు వద్ద ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కోసం రైతుల నుంచి భూములను బలవంతంగా సేకరిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎకరాకు రూ. 20 లక్షల పరిహారాన్ని ప్రకటించడంతో, రైతులు పూర్తి స్వచ్ఛందంగానే తమ భూములను పరిశ్రమకు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.శాసనమండలిలో వైసీపీ సభ్యుడు తూమాటి మాధవరావు అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సమాధానమిచ్చారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కోసం జరుగుతున్న భూసేకరణలో ఎలాంటి ఒత్తిళ్లకు తావులేదని ఆయన తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "రామాయపట్నం పోర్టు నిర్మాణం ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష. దానికి అనుబంధంగా ఒక పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా, ఇండోసోల్ సంస్థ రూ. 43 వేల కోట్ల భారీ పెట్టుబడితో పరిశ్రమను స్థాపించేందుకు ముందుకు వచ్చింది" అని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మొత్తం 8,214 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్టు కోసం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, కానీ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి అనగాని విమర్శించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తూ, పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గొప్ప ఊతాన్ని ఇస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# దసరా ప్రయాణికులకు శుభవార్త

**7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి**

**(మొదటి పేజి తరువాయి)**
ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ-జీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ , దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ-జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్‌లో విచారించవచ్చు.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం19 సెప్టెంబర్ 2025

# ప్రజా రిపబ్లిక్ ఎఫెక్ట్

## ఇంద్రానగర్ లో వీదిదీపాలు వెలుగులు






సమస్యల వలయం లో ఇంద్రానగర్

పట్టించుకోని నాయకులు - ఎన్నికల సమయంలోనే కాలనీ వాసులు గుర్తుకువస్తారా!

పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించండి -యాదు

**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ( ప్రజా రిపబ్లిక్ )** సమస్యల వలయం లో ఇంద్రానగర్ ప్రజా రిపబ్లిక్ పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన బషీరాబాద్ నాయకులు, గ్రామ పంచాయితీ అధికారులు గురువారం ఇంద్రానగర్ కాలనీ లో విదిదీపాలు వేయించారు. ఎన్నో సంవత్సరాలు గా వెలగని లైట్ లో వెలగడం తో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.. కాలనీ మొత్తం గ 25 నూతన విధిదీపాలు వేయడం తో కాలనీ చికటీ నుండి వెలుగు లోకి మారింది.

## బాల్య వివాహాలను తరిమికొడదాం

**: బాల్య వివాహాలు లేని భారత దేశంగా నిర్మూలిద్దాం**

**-కోనేర్ సంస్థ కోఆర్డినేటర్ మునిస్వామి**



కర్నూలు **సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**
బాల్య వివాహాలు లేని భారత దేశంగా నిర్మూలిద్దాం అనీ కోనేరు సంస్థ కోఆర్డినేటర్ మునిస్వామి సోషల్ మొబులైజర్ రామాంజనేయులు పిలుపునిచ్చారు గురువారం పందిపాడు గ్రామం నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరము నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు ఆ విధంగా చేసి నట్లయితే వారు శిక్షకు అర్హులు ఇందుకు గాను అమ్మాయి తల్లిదండ్రులకు మరియు అబ్బాయి తల్లిదండ్రులకు బంధుమిత్రులకు పెళ్లి నిర్వహకులు అందరూ శిక్షింపబడతారు దీనికి గాను రెండు సంవత్సరాల జైలు శిక్ష దానితోపాటు ఒక లక్ష రూపాయల జరిమానము విధించును కాబట్టి గ్రామ ప్రజలందరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 లేదా డిఎల్ఎస్ఎ టోల్ ఫ్రీ నెంబర్ 15100 నాకు కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అడ్మిన్ సెక్రటరీ ఎన్ ఆంజనేయులు మహిళ పోలీస్ ఎం పద్మావతి ఎం పి హెచ్ మహేశ్వరమ్మ అరుణ సుజాత ఆశా వర్కర్ పుష్పావతమ్మ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు ఇందులో పాల్గొన్నారు

## రాష్ట్రంలో ఎయిడ్స్ నివారణ,నియంత్రణ



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు ఓర్వకల్లు మండలం, హుసేనాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కర్నూలు జిల్లా , హ్యూమన్ అండ్ నాచురల్ రిసోర్సెస్ డెవలప్మెంట్ సొసైటీ ( HANDS) స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (IEC) క్యాంపెయిన్ , HIV /AIDS నివారణ అవగాహన కార్యక్రమం లో భాగముగా హ్యాండ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ V నరసింహుడు మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది..?, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ART మందులు, APSACS app ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 , మాదకద్రవ్యాల వాడకం గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సంస్థ సిబ్బంది ANMసంతోషమ్మ , ORWs ప్రసన్న , PE శాంతమ్మ, స్వాతి విద్యార్థిని విద్యార్థులు తో పాటు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ75వ పుట్టినరోజు సందర్భంగా విజ్ఞాన పీఠం అరక్షిత శిశు మందిరము లో భోజనం ఏర్పాట్లు





**ఓర్వకల్లుప్రతినిధి, సెప్టెంబర్,18,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు, 75వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 బిజెపి రథసారథి భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పి ఆంధ్ర ప్రదేశ్ పార్టీ ఎంత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు భాగంగా కర్నూల్ శ్రీ పుల్లారెడ్డి కాలేజ్ పక్కన విజ్ఞాన మందిరంలో విజ్ఞాన పీఠం అరక్షిత శిశు మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ,ఈ కార్యక్రమమునకు చామకూర వీరప్ప బిజెపి ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కట్టుబడి రఘునాథ్ జిల్లా బిజెపి నాయకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది, ముఖ్యఅతిథిగా నగరూరు రాఘవేంద్ర విచ్చేశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతి ఓ బి సి ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లా శ్రీ లక్ష్మణ్ నాయుడు, మదనమోహన్ ,ఆచారి ,సోమేశ్వర ఆచారి, రవితేజ ,విజయ్ ,కుమార్ రవి ,శారద కుమారి, రామకృష్ణ బిజెపి అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగినది

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం



**గుత్తి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని ధర్మాపురం గ్రామం నందు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గురువారం స్మార్ట్ రేషన్ కార్డులు ఇంటింట తిరిగి పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ వీడు ప్రెసిడెంట్ గోవింద్ మాజీ సర్పంచ్ కృష్ణారావు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి డీలర్ సురేంద్ర చౌదరి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర మాజీ డీలర్ రామాంజనేయులు పీల్డ్ అసిస్టెంట్ పెద్ద రాయుడు సీతా రాముడు నాగేశ్వరరావు రామ్మోహన్ సచివాలయ సిబ్బంది విఆర్ఓ కుమారస్వామి హరి ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సహకార స్ఫూర్తికి ఊపిరి నరేంద్ర మోడీ...

**- ఘనంగా మోదీ 75వ జన్మదిన వేడుకలు - చిత్రపటానికి పాలాభిషేకం**











**పాములపాడు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపు మేరకు, బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచనల మేరకు విశ్వ నాయకుడు, పరమ పూజ్యుడు మరియు భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన పాములపాడు లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండే బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మురళీమోహన్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రతి వస్తువుపై జీఎస్టీ భారం తగ్గించడం చాలా ఆనందకరమని అన్నారు. ఆయన రాజకీయ జీవితంలోనే కాకుండా దేశానికి కూడా అత్యంత కీలకమైన సంవత్సరం అని చెప్పవచ్చు. కొత్త కూటమి రాజకీయాలు, ఆర్థిక సవాళ్లు అన్ని కలిపి మోదీ ఎదుట పరీక్షల పర్వతంలా నిలిచాయని , ఆయన గత ప్రయాణం చూస్తే ప్రతీ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకుని తిరిగి మరింత బలంగా ముందుకు సాగిన ఉదాహరణలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజలకు పెద్ద బహుమానం ఆగస్టు 15న ఎర్రకోట నుంచి మోదీ చరిత్రాత్మక జీఎస్టీ సవరణలను ప్రకటించారు. ఇకపై రెండు మాత్రమే ట్యాక్స్ స్లాబ్‌లు ఉంటాయని 5 శాతం, 18 శాతం. ఎలక్ట్రానిక్స్ వరకు అనేక వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఈ కొత్త విధానం సెప్టెంబర్ 22 నుంచి, అంటే నవరాత్రి మొదటి రోజున అమలులోకి వస్తుందనీ, పండుగ సీజన్‌లో ప్రజలకు ఇది డబుల్ గిఫ్ట్‌గా మారనుంది అన్నారు. ఆయన 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో మోదీ రాజకీయ జీవితమే ప్రమాదంలో పడింది. కానీ ఆ సంక్షోభాన్ని అధిగమించి గుజరాత్‌ను అభివృద్ధి రాష్ట్రంగా నిలబెట్టారు. ఆ మోడల్ ఆయనను జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. అలాగే కరోనా సమయంలో కూడా విమర్శలు ఎదురైనా ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని అమలు చేసి భారత్‌ను ఆత్మనిర్భర్ వైపు నడిపించారు. 2024 ఎన్నికలు , కూటమి రాజకీయాల్లోనూ సత్తా చాటారు. 2024లో బిజెపి కి పూర్తి మెజార్టీ రాకపోవడంతో కూటమి ప్రభుత్వాన్ని మోదీ నడపాల్సి వచ్చింది. చాలా మంది ఇది ఆయన చివరి దశ అని భావించారు. కానీ కేవలం ఏడాదిలోనే హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో వరుస విజయాలు సాధించి విమర్శకులను ఆశ్చర్యపరిచారు. వక్ఫ్ సవరణ బిల్లు, సి ఎ ఎ అమలు వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లడం ఆయన కూటమి రాజకీయాల్లోనూ తన దృఢత కోల్పోలేదని చూపించింది. 75 ఏళ్ల వయసులోనూ కొత్త శక్తిదేశ ఆర్థిక వ్యవస్థ మూడో అతిపెద్దదిగా ఎదగబోతున్న సమయంలో మోదీకి వచ్చే ప్రతి సవాలు కొత్త అవకాశంగా మారుతోంది అని. ప్రధాని 75వ జన్మదినాన్ని ఆహ్వానిస్తున్న ఈ సమయంలో, ఆయన రాజకీయ జీవితం ముగుస్తుందని ఊహించినవారి అంచనాలు విస్మృతిలో కలిసిపోయాయి. సవాళ్లు ఎంత ఉన్నా, మోదీ వాటిని విజయాల మెట్లుగా మలచుకుంటూ భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన అధ్యాయం రాస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల సేవ పక్వాడ్ కన్వీనర్, కో కన్వీనర్ లింగాల గోపాల కృష్ణయ్య, నాగలింగమయ్య, మండల మెడికల్ ఆఫీసర్ మహమ్మద్ బేగ్, హాస్పిటల్స్ సిబ్బంది జి మల్లికార్జున, నారాయణదాసు, నాగేశ్వర రావు, మా భాష సలాం, అలీ భాష, బాలస్వామి, నాగరాజు, శ్రీనివాసుల రెడ్డి, అబ్రహం, బిజెపి గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వసతులు లేని ప్రైవేట్ స్కూళ్లను మూసివేస్తాం

**-6 నెలల ముందు ఆ విద్యార్థికి హార్ట్ ఆపరేషన్ విద్యార్థిని చితకబాదిన డ్రైవర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయండి**

**100% వసతులు లేని గ్లోబల్ స్కూల్ --డీఈవో శామ్యూల్ పాల్**







**మంత్రాలయం, సెప్టెంబర్, 18,( రిపబ్లిక్ న్యూస్):** జీనియస్ గ్లోబల్ స్కూల్ సరైన వసతుల్లేనందువలన త్వరలోనే మూసివేస్తామని డీఈవో శామ్యూల్ పాల్ తెలిపారు. జీనియస్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థి పై బస్సు డ్రైవర్ చితకబాదిన విచారణ మేరకు జిల్లా డీఈవో శ్యాముల పాల్ స్కూలు సందర్శించారు. రిపబ్లిక్ న్యూస్ కు స్పందన ఈ సందర్భంగా గురువారం డీఈవో గ్లోబల్ స్కూల్ ను హెచ్ఎం ల ను స్కూల్ ఫైళ్లను, భోదన చేసే టీచర్ల విద్యా అర్హత, బస్సుల ఫైళ్లను స్కూల్ ఫీజులు వివరాలను వసతులపై ఆరా చేసి తనిఖీ చేశారు. అనంతరం స్కూల్లో ఉండే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్య అందుతుందా లేక ఫీజుల కోసం ఇదంతా చేస్తున్నారని ఆరా తీశారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిఇఓ మాట్లాడుతూ జీనియస్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి అయాన్ ని డ్రైవర్ నరేష్ కొట్టడం నేరం విద్యార్థులను బస్సులో నుండి ఎక్కించుకొని స్కూల్లో దింపడం అంతేగాని చూసుకోవడం తప్ప విద్యార్థులు కొట్టడం చాలా నేరం ఆ విద్యార్థికి అప్పటికే హార్ట్ ఆపరేషన్ అయిందని వారి తల్లిదండ్రులు చెప్పడం జరిగిందని కొట్టడం చాలా నేరం డ్రైవర్ పై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని అక్కడున్న ఎంఈఓలు ఖాజా మొయినిద్దీన్ , రాగన్నలకు నివేదిక ఇచ్చామన్నారు. విద్యార్థులు స్కూల్లో రేకుల షెడ్లలో వేడికి తట్టుకోలేక అల్లాడిపోతున్నారని రేకులు షెడ్లు కింద ఈ విధంగా స్కూల్ యాజమాన్యం పాటించడం ఏ పాటది సరికాదని స్కూలుకు నోటీసులు ఇస్తాం 100% త్వరలోనే స్కూల ను మూసివేస్తామని పిల్లలకు సరైన వసతులు లేక వేరే బాగుండే స్కూల్లో అక్కడ చేర్పించి నాణ్యమైన విద్యను అందిస్తామని అని అక్కడున్న ఎంఈఓ ఖాజా మొయినుద్దీన్ పై డీఈవో మండి పడ్డారు మండలంలో ఇంత రాద్ధాంతం ప్రవేట్ స్కూల్ లపై జరుగుతున్న మీరు ఎందుకు పట్టించుకోవడం లేదు మీ పైన కూడా త్వరలోనే విచారించి చర్యలు తీసుకుంటామన్నారు . అనంతరం విద్యార్థి ఇంటికి వెళ్లి గాయపడిన విద్యార్థిని పరామర్శించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గురు రాజారావు, ఆర్ ఐ జనార్దన్ రావు, స్టూడెంట్ యూనియన్ సంఘాల నాయకులు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల పాత్రికేయుల కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక

**-మండల అధ్యక్షుడిగా ఈ.పార్థసారథి గౌడు, ఉపాధ్యక్షుడిగా ఎం.ఎర్రన్న**

**-ప్రధాన కార్యదర్శిగా అలమద్దయ్య కోశాధికారిగా రాజు**



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)** నందవరం మండల పాత్రికేయుల కమిటీ అధ్యక్షులుగా పార్థ సారధి గౌడ్,ఉపాధ్యక్షులు ఎర్రన్న,ప్రధాన కార్యదర్శి అలమద్దయ్య, కోశాధికారిగా రాజు ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులు,సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో నందవరం మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.పాత్రికేయుల సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తామని తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా ఎండి నారాయణ,గౌరవ సలహాదారులుగా నరసప్ప,కార్యవర్గ సభ్యులు గా కాసీం,సోమన్న,ఉపేంద్ర రెడ్డి,నరసింహ రెడ్డి,ఈరన్న,రుక్మాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కోర్టు నిర్మాణం కొరకు స్థలం పరిశీలన

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 18, (రిపబ్లిక్ న్యూస్):**



నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయం కోసం జిల్లా ప్రదాన న్యాయమూర్తి కబర్ది టిడిపి కాలనీ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు, అక్కడ కోర్టు నిర్మాణానికి అన్ని సౌకర్యలు ఉండటంతో ఆయన స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కోర్ట్ భవన నిర్మాణం కోసం అన్ని అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణం చేపడతాం అని అయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. ఈ స్థల పరిశీలన లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్, న్యాయవాదులు మురళికృష్ణ, రామక్రిష్ణ నాయుడు, లింగమూర్తి, ప్రసాద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బీవీ కృషితోనే రైతులకు సాగునీరు

**-దేశాయి చెరువును సందర్శించిన టిడిపి నాయకులు**

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్):**



దేశాయి చెరువుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కృషితోనే రైతులకు సాగునీరు అందించామని టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి పేర్కొన్నారు.నందవరం మండలం హాలహర్వి గ్రామంలో దేశాయి చెరువును టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,చిన్న కొత్తిలి డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ ఎన్.గోవర్ధన్ రెడ్డి,టీడీపీ మండల కార్యదర్శి ప్రభుదాస్,ఎల్ ఎల్ సి ఎఈ,డిఈ,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా రైస్ మిల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు దేశాయ్ చెరువును సందర్శించామని,ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక చొరవతోనే చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటర్ కాలువ నుండి దేశాయి చెరువు వరకు కాలువ పూడికతీత,పటిష్టత కొరకు గ్రావెల్ ఆరు లక్షల 75 వేలు మరియు చెరువు తూము నిర్మాణం కొరకు ఆరు లక్షల 90 వేలు రూపాయలు నిధులు మంజూరయ్యాయని,పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు.దేశాయి చెరువుకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే బీవీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అలాగే గ్రామ రైతులు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.సరైన సమయానికి దేశాయి చెరువుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో సాగునీరు అందించామని,సాగునీరు అందించడంతోనే రైతులు వరి పంటలు వేసుకున్నారన్నారు.అన్నదాత సుఖీభవ కింద సీఎం చంద్రబాబు ప్రతి ఒక్క రైతుకు 7 డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియా సమస్య రాకుండా కూటమికి ప్రభుత్వం యూరియాను అందించిందని అన్నారు. రైతులకు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఎల్ ఎల్ సి ఈఈ,డిఈ,జెఈ,లస్కర్లు,సిబ్బంది లకు కూడా కృతజ్ఞ తెలుపుతున్నామని అన్నారు.అనంతరం గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ నాగరాజు,జగన్నాథ్ రెడ్డి, బోయ ఎర్రం నాయుడు,దావీదు, మణికుమార్,జి ఏసేపు, బోయ బుడ్డ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఆర్టీసీ బస్టాండ్ ను డిపోను తనిఖీ చేసిన ఆర్టీసీ ఎండీ ద్వారక తిరు మలరావు

**గుత్తి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి ఆర్టీసీ బస్టాండ్ను డిపోను గురువారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గుత్తి గుంతకల్లు,ఊరవకొండ ఆర్టీసీ డి పోల పర్యవేక్షణలో భాగంగా ఆ యన గుత్తి విచ్చేశారు మహిళా శక్తి పథకం,ఆర్టీసీ సిబ్బంది ఎదు ర్కొంటున్న సమస్యలపై అవగా హన కల్పిస్తూ,ఆర్టీసీ అభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచన లు చేశారు.ఎండీకి ఆర్టీసీ అధికారులు,సిబ్బందితో మాట్లాడుతూ, గుత్తి బస్టాండ్ పైకప్పు పెచ్చు ఊడిపడి గాయాల పాలవుతున్న సమస్యలు,బస్టాండ్ పూర్తిగా శిథి లావస్థకు చేరుకోవడం వంటి వి షయాలను ఎండి అవగాహన పొందారు.వెంటనే కొత్త బస్టాండ్ నిర్మించాలని,అదనంగా బస్ సర్వీసులను పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు వినతిపత్రం సమర్పించారు రాష్ట్రంలో తాజాగా ప్రారంభించిన స్త్రీశక్తి ప థకంపై మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని వెల్లడించారు.గుత్తి బస్టాండ్ అభివృద్ధికి హామీ ఇచ్చిన ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గుత్తి కి ఎండి రావడం సంతోషకరం.బస్టాండ్ అభివృద్ధి హామీ స్థానికులకు ఊరటనిస్తుంది అని అన్నారు.ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందు కు కృషి చేస్తోందని పేర్కొన్నారు.టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎం.కే. చౌదరి,ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్,రాయల సీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి,శాలువా కప్పి సత్కరించారు మరియు కూటమి నాయకులు,ఆర్టీసీ అధికారులు, సి.పి.ఐ.పార్టీ నాయకుడు రామదాసు,రాజు నజీర్ సిబ్బంది,గుత్తి ప్రజలు పా ల్గొన్నారు.

# ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా “ ఉద్యమం” తప్పదు

### జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
ఆర్డీటీ సంస్థ రాజకీయాలు, మతాలు, కులాలకు అతీతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తోందని జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో గురువారం అనంత పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా “ ఉద్యమం” తప్పదనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ప్రభుత్వానికి సమాంతరంగా సేవలు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ ఎనలేని సేవలు చేసిందని తెలియజేశారు.విద్య, వైద్యం, క్రీడ రంగాలతో పాటు పేదరికం రూపుమాపేందుకు కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వానికి సమాంతరంగా సేవలు అందిస్తున్న కూడా కేంద్ర ప్రభుత్వ తీరుతో ఉనికి కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్డీటీకి మతం బూచి చూపి దేశం నుంచి వెళ్లిపోయేలా చూస్తున్నారనీ, విదేశీ నిధులు రాకుండా అడ్డుకుని సేవలు అందించలేని పరిస్థితికి తెచ్చారని ఆయన మండిపడ్డారు.ఆర్డీటీ మూతపడుతుందని ప్రజల్లో భయాందోళన ఉంది. అయితే ఎంతో మంది నిరుపేదలకు చేయూత ఇచ్చి, మహిళా సాధికారతకు కృషి



చేసిందన్నారు. బత్తలపల్లి, కణేకల్లు, కళ్యాణదుర్గంలో ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. బత్తలపల్లి ఆర్డిటి ఆస్పత్రిలో ఏటా 8.50 లక్షల మందికి పైగా వైద్య సేవలు అందుతున్నా యన్నారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఆర్డీటీ సంస్థ మార్గదర్శకంగా నిలిచి ఎంతో ఎఫెక్టివ్‌గా పని చేసిందన్నారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందనీ, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయా పార్టీలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీటీ సంస్థ సేవలు, ఆవశ్యకతపై ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశానని వాటిపై జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించా అయినా ఫలితం శూన్యమని తెలిపారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా గతంలో ఆర్డీటీతో చర్చించారు. అయినా ఫలితం లేకపోయింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలోగా ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కాకుంటే ఆర్డీటీ మూసివేసే పరిస్థితి వస్తుందన్నారు. ఆర్డీటీ విషయంలో ప్రజల్లో ఎంత ఆందోళన ఉందో ఇటీవల అనంతపురంలో జరిగిన నిరసనే నిదర్శనం.గత ఎన్నికల సమయంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఆర్డీటీ ప్రతినిధులను కలిసి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకోలేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. చంద్రబాబు మద్దతు లేకపోతే ఎన్డీయే అధికారంలో ఉండదని టీడీపీ నాయకులే చెబుతున్నారు. చంద్రబాబుకు సొంత ప్రయోజనాలు తప్పితే ఆర్డీటీ విషయం పట్టడం లేదా? ఆర్డీటీపై లక్షలాది మంది ఆధారపడి ఉన్నారన్న విషయం ఎందుకు తెలుసుకోలేకపోతున్నారు?ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలి. ఆర్డీటీ పరిరక్షణ కోసం గతంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్రలు చేశాం. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూడాలన్నారు.అవసరమైతే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపండి. కేంద్రం కూడా ఆర్డీటీ సేవలు గుర్తించాలని కోరుతున్నాం. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం.ప్రభుత్వాలు దిగిరాకపోతే అందరినీ కలుపుకుని ప్రజా ఉద్యమం నిర్మించి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు.

# ఘనంగా పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భారీగా తరలివచ్చిన పల్లె అభిమానులు,**

**గజమాలతో స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు**

**జనసంద్రంగా మారిన పుట్టపర్తి క్యాంపు కార్యాలయం**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
పుట్టపర్తి నియోజవర్గంలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అనంతపురం , సత్యసాయి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పల్లె అభిమానులు ,టీడీపీ కుటుంబ సభ్యులు,బీజేపీ, జనసేన కార్యకర్తలు వందలాది మంది భారీగా తరలివచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త చెరువులో మాజీ మంత్రికి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పల్లె రఘునాథ్ రెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అక్కడి నుంచి బుక్కపట్నంలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి జన్మదినం సందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ గజమాలలతో మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు. కూటమి పార్టీల నాయకులు, ప్రముఖులు ,కార్యకర్తలు పూలమాలతో మాజీ మంత్రిని ప్రత్యేకంగా సత్కరించారు. పుట్టపర్తిలోని వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు భారీగా తరలిరావడంతో పల్లె క్యాంపు కార్యాలయం జనసంద్రంగా మారింది. సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారందరికి అన్నదానం ,తేనీటి విందు ఏర్పాటు చేశారు. బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్,మల్లి రెడ్డి, జయచంద్ర, మైలే శివశంకర్, గోపాల్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, ఓబులేసు, శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప, వలిపి శ్రీనివాసులు , రామకృష్ణ, పిట్టా ఓబుల్ రెడ్డి తుమ్మల మహబూబ్ బాషా, సింగల్ విండో డైరెక్టర్లు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

**అమలవుతున్న పథకాలను రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట తప్పకుండా సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ లో , భౌతిక నిల్వలకు తేడా లేకుండా యూరియా పంపిణీని మానిటర్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే బుధవారంలోపు ఆన్లైన్ నివేదిక అందించేలా చూడాలని, యూరియా పంపిణీకి సంబంధించిన నివేదిక రోజు అందించాలన్నారు. ఉపయోగమున్నచోట యూరియా ఔట్రీచ్ క్యాంపెయిన్ చేయించాలని, ఈ క్యాంపెయిన్ కి ఎక్కువ రైతులు వచ్చేలా చూడాలని, దీనిపై మానిటర్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకేవైసీ, ఎన్పీసీఐ లింక్ పెండింగ్ పై దృష్టి పెట్టి చేపట్టాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలలో అమలవుతున్న పథకాలను రైతులకు చేరవేసే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలు కోత దశలో ఉన్నాయని, వాటి ప్రస్తుత మార్కెట్ ధరలను గమనిస్తూ సీఎం యాప్ లో క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ నమోదు చేసేలా పర్యవేక్షించాలని మార్కెటింగ్ ఏడీని ఆదేశించారు. మిషన్ ఫర్





ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ ఆర్టికల్చర్ (ఎంఐడిహెచ్) కింద పెండింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఈ కార్యక్రమం కింద ఉద్యాన శాఖ, మార్కెటింగ్ అధికారులు కలిసికట్టుగా పని చేయాలని, ప్రణాళిక తయారు చేసుకుని ప్రైవేట్ డీలర్లతో రైతులను కలిపేలా చూడాలన్నారు. యూరియా అవుట్ రీచ్, ఆయా శాఖల పరిధిలో జరిగే ఇతర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో ప్రతిక్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి కార్యక్రమం గురించి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీలైనంత వరకు ఒకే గ్రామంలో ఎక్కువ ఆయిల్ ఫామ్ తోటల సాగు చేయించాలన్నారు. నేషనల్ బ్యాంబో మిషన్ (ఎన్బిఎం) లక్ష్యాలు చేరుకునేందుకు దృష్టి సారించాలన్నారు. అవుట్ రీచ్ కార్యక్రమాల్లో ఏపీఎంఐపీ అధికారి, ఆయా శాఖల అధికారులు కూడా పాల్గొనాలన్నారు. సిరికల్చర్ శాఖకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పశుకిషాన్ క్రెడిట్ కార్డులను 100 శాతం పారదర్శకంగా అందజేయాలని, ప్రతి సమావేశంలోనూ ఈ కార్డుల గురించి రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తి మరింత పెరగాలన్నారు. పెండింగ్ ఉన్న ఎంపీఎఫ్సి గోడౌన్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎంపీఎఫ్సి గోడౌన్స్ యాక్టివ్ గా ఉంటేనే పిఎసిఎస్ ద్వారా రైతులకు అనుసంధానం ఉంటుందన్నారు. జిల్లాలో 58 పిఎసిఎస్ లకు సీడ్ లైసెన్స్, ఫర్టిలైజర్స్ లైసెన్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి ఐదు చొప్పున అగ్రిటెక్ స్టార్టప్ లను గుర్తించాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలకు సంబంధించి లక్ష్యాలపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, సిరికల్చర్ ఏడి విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి, ఫిషరీస్ ఎడి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888
శుక్రవారం19 సెప్టెంబర్ 2025

# అనారోగ్యంతో ఉన్న బాలస్వామి ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల సెప్టెంబర్18 (రిపబ్లిక్ న్యూస్)** వీరులపాడు మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. బాలస్వామి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను డాక్టర్ జగన్మోహనరావు ఓదార్చారు.

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ని కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లాఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు



**పీలేరు రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18**
వి.రాజ్ కుమార్, మునీంద్ర నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు . అనంతరం గవర్నర్ గారితోలి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా టీటీడీ నందు ఉన్న అన్ని షాపింగ్ కాంప్లెక్స్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలని టీటీడీలో వివిధ శాఖల్లో రిటైర్డ్ అయిన పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు ఎక్కువ శాతం వారిని తీసుకోవాలని గవర్నర్ గారిని కోరడంతో అందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో వీటిపై ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతమ్మ ,సత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ న్యాయవాదుల నిరసన

**- అడ్వకేట్ సంతాప సభపై జి.ఓ.రద్దు చేయాలని డిమాండ్**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్18 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరద బోయిన విజయకుమార్ అధ్యక్షతన, నందిగామ కోర్టు పరిధిలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. హైకోర్టు వారు జారీ చేసిన సర్క్యులర్ 10/2025 ప్రకారం అడ్వకేట్ మరణించిన సందర్భంలో సంతాప కార్యక్రమాన్ని సాయంత్రం 4:15 గంటలకు మాత్రమే నిర్వహించాలి అనే జి.ఓ.ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ “న్యాయవాదుల హక్కులను హరించేలా ఉన్న ఈ జి.ఓ.ను రద్దు చేయాలి” అన్నారు.“దశాబ్దాలుగా అమలులో ఉన్న ఉదయం సంతాప సభ పద్ధతిని కొనసాగించడంలో కోర్టుకు ఎటువంటి ఇబ్బంది లేదు. అంతేకాదు, మరణించిన న్యాయవాదికి వారి కుటుంబ సభ్యులకు గౌరవప్రదమవు తుంది” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ జాయింట్ సెక్రటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ గుగులోత్ రామారావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చావలి సాంబశివరావు, ఏ.వి. సత్యనారాయణమూర్తి, వేల్పుల కిషోర్, తాడేపల్లి కాంతారావు, దారెల్లి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సీనియర్ న్యాయవాదులు యర్రం రెడ్డి బాబురావు, కన్నెగంటి జీవరత్నం, మన్నెం నారాయణ రావు, బండి మల్లికార్జునరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, దాసరి వెంకట్రావు, కూరగంటి సందీప్, గింజుపల్లి రమేష్, షేక్ సైదా, దర్శి అర్జున్, నెలకుదిటి లక్ష్మీనారాయణ, యరగొర్ల రామారావు, గుడిశ సుమన్, వేల్పుల స్వామి, చెరుకుమల్లి రామారావు, గంటా నాగేశ్వరరావు, ఏడుకొండలు, దున్న కోటి, బొబ్బిళ్లపాటి భాస్కరరావు, గుంజి వాసు, అప్పాజీ, కోటా దేవదాస్, పరిటాల ప్రదీప్, ఆనంద్ విజయభాస్కర్, కొరగంటి ఎల్లయ్య, జక్కులూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఐపీసీ ప్రార్థన మందిరం గృహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇండియన్ పెంటెకోస్టల్ చర్చి గృహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

# పోలంపల్లి గ్రామంలో ఘనంగా అభినందన సభ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్18, (రిపబ్లిక్ న్యూస్)** వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో PACS అధ్యక్షులు మన్నె బాలకృష్ణ నిర్వహించిన అభినందన సభలో KDCC బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా PACS అధ్యక్షులు మన్నె బాలకృష్ణ, గ్రామ పెద్దలు ఇద్దరు అతిథులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముందుగా జగ్గయ్యపేట నుండి భారీ ర్యాలీగా పోలంపల్లి గ్రామానికి చేరుకున్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి వందనములు తెలియజేశారు. అనంతరం సభ వేదిక వద్దకు చేరుకొని గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# 12వ పిఆర్సీ కోసం మున్సిపల్ కార్మికుల ఆందోళన

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) నందిగామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ:12వ పి.ఆర్.సి వెంటనే ప్రకటించాలి. మున్సిపల్ కార్మికులందరికీ పి.ఆర్.సి జీతాలు చెల్లించాలి. 18వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పట్టణాల్లో ధర్నాలు విజయవంతంగా జరిగాయని, 23వ తేదీ విజయవాడలో జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే ఆయన పేర్కొంటూ,రాష్ట్రంలోని




ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఒప్పంద కార్మికులు 12వ పి.ఆర్.సి కోసం ఎదురుచూస్తున్నారు. 11వ పి.ఆర్.సి గడువు ముగిసి రెండు సంవత్సరాలు గడిచినా, ఇప్పటివరకు 12వ పి.ఆర్.సి కమిటీని ఏర్పాటు చేయలేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలని, గత జులైలో జరిగిన సమ్మె కాలానికి జీతాలు చెల్లిస్తామని ఇచ్చిన ప్రభుత్వ హామీ ఇప్పటికీ నెరవేరలేదని గుర్తుచేశారు.గతంలో 17 రోజుల సమ్మె సందర్భంలో ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని అన్నారు. నందిగామ పట్టణంలో పెరిగిన నివాస ప్రాంతాలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కార్మికులందరికీ స్వంత బ్యాంక్ ఖాతాలు కల్పించి, వారి సంతకాలతో జీతాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దాసవరకు సైదా, సలికేటి నరేష్, పూట్టా మాణిక్యం, రాజరత్నం, బేబీ, రుత్తుమ్మ, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పర్వదినం మతసామరస్యానికి ప్రతీక

**ఐక్యతా భావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దాం**

**శాంతి, సౌభ్రాతృత్వంతో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదాం**

**శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ్, సీపీ రాజశేఖరబాబు**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ్ అధ్యక్షతన శాంతి కమిటీ (%ాముఎవ జశీఎఱ్‌వవ%) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.పర్వదినాలు మతసామరస్యా నికి ప్రతీకలని, కులమతాలకతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగ జరుపుకుంటున్నామని,ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాలను విజయవంతం చేసి జిల్లాను ఆదర్శవంతంగా నిలబెట్టాలని పేర్కొన్నారు.ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు విచ్చేయనున్నారని, సామాన్య భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తున్నట్టు వివరించారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతిగా మిగిలేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూ.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత,సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని,భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, సీసీటీవీలు, డ్రోన్ నిఘా వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

**విజయవాడ శాంతికి ప్రతీక:**
విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని, దసరా ఉత్సవాల విజయవంతం కోసం తమ వంతు సహకారం అందిస్తామని వివిధ మతాల పెద్దలు హామీ ఇచ్చారు. బుడమేరులో వరదల సమయంలో ఐక్యతా భావంతో సహకరించినట్లే, మున్ముందు కూడా ఆత్మీయతతో ముందడుగు వేస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎస్. షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

# “ ఓట్ల దొంగ గద్దె దిగు” కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**





**అనంతపురం కార్పొరేషన్,సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆదేశాలతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో “వోట్ చోర్- గద్ది చోర్ “ ఓట్ల దొంగ గద్దె దిగు “అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాహుల్ గాంధీ మద్దతుగా రాష్ట్రంలో అధ్యక్షురాలు వై యస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన గురువారం అనంతపురం పట్టణంలో టవర్ క్లాక్ వద్ద “ఓట్ల దొంగ గద్దె దిగు” కార్యక్రమాన్ని నిర్వహించారు.శాలి దాద గాంధీ అర్బన్ ఇంచార్జ్, ఏఐసీసీ మెంబెర్, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక అధికారం” ఓట్ల దొంగ గద్దె దిగు” కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. భారతీయ జనతా పార్టీ 2019 మరియు 2014 ఎలక్షన్లలో ఎలక్షన్ కమిషన్ చేతుల్లో పెట్టుకొని అక్రమ పద్ధతిలో ఈవీఎం ట్యాంపరింగ్ ఈవీఎంల మార్పిడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వారికి అనుకూలమైనటువంటి నియోజక వర్గాలో దాదాపు కోటి మందిని దొంగ ఓటర్లను చేర్చారన్నారు. అంతేకాక వంద నియోజకవర్గాల్లో ఓట్లను తారుమారు చేసి అధికారం చేజిక్కించుకున్నట్లు సాక్షాదారాలతో నిరూపించారన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎల్ ఓ పి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పార్టీ నిఘా వ్యవస్థ ద్వారా పరిశీలించాలన్నారు. అనంతరం సాక్షాదారాలతో సహా కర్ణాటక ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అస్సాం మణిపూర్ ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ ఢిల్లీ రాష్ట్రాలలో భారీ స్థాయిగా దొంగ ఓట్లను చేర్పించి వారి ద్వారా గెలుపొందినట్లు సమాచారాన్ని బహిర్గతం చేశారన్నారు. ముఖ్యంగా కొన్ని నియోజకవర్గాలలో ఒక్కొక్క ఇంట్లో వందల ఓట్లు ఉన్నట్లు ఆశ్చర్యకరమైనటువంటి విషయం. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి జీరో అడ్రస్ మీద వేల ఓట్లు ఉండడం ఫోటో లేకుండా ఓటర్ ఐడి కార్డులు ముద్రించడం జరిగిందన్నారు. ఫోటో ఉన్న అడ్రస్ లు విచిత్రంగా ఉండడం ఒకటే ఓటర్ కు ఐదు ఆరు రాష్ట్రాలలో ఓట్లు ఉండడం ఆశ్చర్యకలిగిన విషయమన్నారు. ఈ విధంగా దేశవ్యాప్తంగా జరగడమే కాకుండా.. ఉత్తర ప్రదేశ్ లో స్థానిక ఎన్నికల కోసం జరుగుతున్న ఏ ఐ సి ఓటింగ్ సర్వేలో మొహువ మండలం జయపూర్ గ్రామంలో మొత్తం ఓటర్లు 16 వేలు ఉంటే కేవలం మూడు చిన్న గదులు ఉన్న ఒక్క ఇంట్లోనే 4271 ఓట్లు ఈసీ చేర్చడం రుజువైయిందన్నారు.కాపు గాజుల వాసు, హనిగి శర్మాస్ వలి,నవాబ్ జాకీర్ హుస్సేన్, షేక్ మహమ్మద్ యూసుఫ్, షఫీ. మసాలా రవి, మురళి, ఎన్ ఎస్ యు ఐ ఓబులేసు, కృష్ణ,మోదీన్ బాషా, పోలక్క,ఇంతియాజ్, యాశ్వంత్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీశాంతిపురం మండలం అధ్యక్షులుగా నందిగామ ఉదయ్ కుమార్





**శాంతిపురం సెప్టెంబర్ 18(రిపబ్లిక్ న్యూస్)**
కుప్పం నియోజకవర్గ శాంతిపురం మండలం లో తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్షులు నియమించడం జరిగింది శాంతిపురం మండల అధ్యక్షులుగా నందిగాం ఉదయ్ కుమార్ గారిని నియమిస్తున్నట్లు ఏ పీ ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పిఎస్ రత్నం గారు ప్రభుత్వం విఫ్ ఎమ్మెల్సీ కడ పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వారు తెలియజేశారు ఉదయ్ కుమార్ గారు మండల అధ్యక్షులు గా నియమితులైనందుకు పార్టీ అభిమానులు ఆయన శ్రేయోభిలాషులు ప్రజలు భారీ సంఖ్యలో ఆయనకి శుభాకాంక్షలు తెలియజేయడానికి శాంతిపురం చేరుకున్నారు భారీ సంఖ్యలో ఉన్న జనం చూస్తే పెద్ద జాతర వలె తెలుస్తుంది డప్పు వాయిదాలతో మేల తాళాలతో బాణసంచా పేలుస్తూ వారి యొక్క సంతోషానికి అవధులు లేకుండా పోయింది ఉదయ్ కుమార్ గారు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేచి అక్కడినుండి భారీ ర్యాలీగా పార్టీ ఆఫీసు చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# అనంతను కలిసిన జక్కంపూడి రాజా





**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన ‘చలో మెడికల్ కాలేజి’ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాన్ని శుక్రవారం జక్కంపూడి రాజాతో పాటు వైసీపీ నేతలు పరిశీలించనున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి అనంతపురానికి చేరుకున్న జక్కంపూడి రాజా.. అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జక్కంపూడి రాజాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. జక్కంపూడి రాజా వెంట వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# గుత్తిలో ఘనంగా పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు





**గుత్తి సెప్టెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీ సాయి క్యాంపస్ సీఈవో శ్రీరాములు మరియు శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు శ్రీ సాయి డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రంగస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేసినటువంటి సేవల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలపడం జరిగినది. భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని తెలపడం జరిగింది. అనంతరం డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జీవిత చరిత్ర కు సంబంధించిన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి వర్షాశ్రీ, రెండో బహుమతి అసిఫా అంజుమ్, మూడవ బహుమతి కీర్తన గెలుపొందడం జరిగినది. వారికి బహుమతులు అందజేయడం జరిగినది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగినది.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**మల్లాపూర్ సెప్టెంబరు 18 (రిపబ్లిక్ న్యూస్)** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఇనుగుర్తి వినోద్ మాట్లాడుతూ,హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని, కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడని అన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వినీత గారు, సంఘం అధ్యక్షుడు ఇనుగుర్తి వినోద్, ఉపాధ్యాక్షుడు దురిశెట్టి శ్రీనివాస్, దురిశెట్టి లక్ష్మణ్, ఇంద్రాల ప్రవీణ్, సంతోష్, సురేష్ ఇనుగుర్తి ప్రసాద్, ఇనుగుర్తి సరిత, దురిశెట్టి ప్రకాష్, జనార్ధన్, రాజు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థనారి సశక్తీ పరి వార్ అభియాన్ కేంద్రలను సందర్శించిన కలెక్టర్





**మెదక్, 18 సెప్టెంబర్ ( రిపబ్లిక్)న్యూస్** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.పాపన్నపేట మండల కేంద్రంలోని పిహెచ్సి లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి,వైద్య సౌకర్యాలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని అన్నారు.మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం తో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యం గా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసంకేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు.మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఉపాధ్యాయునికి అరుదైన గౌరవం ఉత్తమ మోటివేటర్ సేవా పురస్కారం

## హైదరాబాద్ లో అవార్డు అందుకున్న వెల్మ దాసరి చందు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వెల్మ దాసరి చందు కు జానపద కళారంగా తెలుగు ఉపాధ్యాయునిగా విద్యార్థిని విద్యార్థులకు మోటివేటర్ గా పనిచేస్తున్నారు . ఇతని ప్రతిభను గుర్తించి హైదరాబాద్ కు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ తెలుగు కీర్తి కిరీటాలు వారు ఉత్తమ ఉపాధ్యాయ జానపద కళా రంగం ఉత్తమ మోటివేటర్ సేవా పురస్కారం ను అందజేశారు అవార్డు అందుకున్న వెల్మ దాసరి చందు ను పలువురు అభినందించారు ప్రస్తుతం ఇండియా మిషన్ సెకండరీ పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాను

# మాజీ సర్పంచ్ మృతికి నివాళులు అర్పించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా పామిడి మండలం పాళ్యం గ్రామం నందు టీడీపీ మాజీ సర్పంచ్ హరిజన ఓబులేష్ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాళ్యం గ్రామానికి వెళ్లి ఓబులేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ ఓబులేసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ కుటుంబానికి టీడీపీ పార్టీ మరియు మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...ద

# ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్-సి.గోవిందుకు ఘనంగా సన్మానం చేసిన మాల మహానాడు నాయకులు.



**పాములపాడు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులో, ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం నూతన చైర్మన్-సి.గోవిందు కు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు- కలబండి.అంకన్న, సోషల్ మీడియా ప్రతినిధి దక్కా.శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో డివిఎంసి మెంబర్-లింగాల. నాగరాజు, సోషల్ మీడియా ప్రతినిధులు కలబండి.మోషే, కృష్ణానగర్ టిడిపి నాయకులు ముడియాల.సుబ్బారెడ్డి, సేవా భారతి (వై.ఆర్.డి.ఎస్) అధ్యక్షుడు-ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర విలేకరులతో కలిసి శాలువాలు కప్పి, జ్ఞాపికను ఆవిష్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ పాములపాడు మండల టిడిపి నాయకులు-సి.గోవింద్ కు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య లు ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘానికి చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇవ్వడం చాలా గర్వకారణం అన్నారు. ఎందుకంటే టిడిపిలో గోవిందు మొదటినుండి పార్టీ అభివృద్ధి కోసం, మచ్చలేని నాయకుడిగా ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన సేవలను గుర్తించి చైర్మన్ పదవి ఇవ్వడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గోవిందుకు ప్రజాసంఘాల నాయకులు, పత్రికా విలేకరులు తీపి గుర్తులుగా స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.

# దళిత రణభేరి జయప్రదం చేయాలి



**చౌడేపల్లి ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్)సెప్టెంబర్ 18:** ఈనెల 24న విజయవాడలో దళిత రణభేరి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి 18 .09.2025 చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం %శీ% చౌడేపల్లి మండల ఈనెల 24వ తేదీ విజయవాడలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దళిత రణభేరి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వసంతపల్లి సురేష్ పిలుపునిచ్చారు గురువారం చౌడేపల్లి బస్టాండ్ నందు దళిత రణభేరి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీ విజయవాడ లో ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తూ దళిత రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఏ పార్టీ వచ్చిన దళితుల వారి హక్కులను కాల రాస్తున్నారని, రాజ్యాధికారం ద్వారానే హక్కులు సాధించుకోవచ్చునని అంబేద్కర్ ఆనాడే తెలిపారని అందుకోసం అందరూ సహకారంతో కృషి చేద్దామన్నారు .ఈ కార్యక్రమం లో బి ఎస్ పి నాయకులు అధ్యక్షులు చెక్కల శ్రీరాములు బహుజన సేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండ్లూరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.ద

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)** విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో ప్రజల భద్రత , రక్షణలో అన్ని ముఖ్య కూడళ్ళు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు %ు% రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి నేరాలు జరగకుండా ఎటిఎం కేంద్రాల వద్ద రాత్రి గస్తీని పటిష్ట చేశారు. పాత నేరస్థులు, పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న నేరగాళ్లు ఉంటే అరెస్టు చేసేలా మొబైల్ సెక్యూరిటి డివైజ్‌లతో వేలిముద్రలను సేకరిస్తున్నారు. పాత నేరస్థుల జాబితాతో పోల్చి చూస్తున్నారు. వారిని విచారిస్తున్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టారు.

# శాంతినగర్‌లో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18** కుప్పం పట్టణంలోని శాంతినగర్ ప్రాంత ప్రజల విద్యుత్ సౌకర్యార్థం కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో రెస్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ట్రాన్స్ఫార్మర్‌ను రెస్కో అధ్యక్షులు ప్రతాప్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శాంతినగర్ ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకున్నామని, ఇకపై విద్యుత్ అంతరాయాలు లేకుండా ప్రజలకు నిరంతర సరఫరా ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడం రెస్కో ప్రధాన లక్ష్యమని, ప్రతి ఇంటికి సౌకర్యవంతమైన విద్యుత్ అందించేందుకు ప్రాధాన్యతనిస్తామన్నారు. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు అనసూయ, ఆర్ముగం, శివ, తులసీనాథ్, ముఖ్యమంత్రి పిఎ మనోహర్, వాల్మీకి కుల కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏఎంసి మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, సహ ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ ఇన్చార్జీలు డీకేపల్లి మణి, నబి, సహ ఇన్చార్జి వేలు, కౌన్సిలర్ జిమ్ దాము, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హైస్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** భారతదేశ రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ప్రతి యేడు సెప్టెంబర్ 05,న ఆయన పుట్టిన రోజును మన భారత దేశమంతా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఎందుకంటే ఆయన ఉపాధ్యాయ వృత్తి నుండి భారతదేశంలో ప్రథమ పౌరుడిగా పిలువబడే రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన తీరు, ఆయన పట్టుదల, కృషిని తర్వాత తరం వారికి తెలియాలనే సదుద్దేశంతో సెప్టెంబర్ 05,న ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము. ఈ సంవత్సరం సెప్టెంబరు 05 తేదీన మిలాద్ ఉన్ నబీ సెలవు దినం కావడంతో గురువారం రోజున కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ స్వయం పరిపాలనా దినోత్సవం సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరూ ఒక్క రోజు ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలుగా మారి తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఒక్క రోజు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులుగా పని చేసిన విద్యార్థి ఉపాధ్యాయులు వారి అనుభూతులను, అనుభవాలను అందరితో పంచుకుంటూ ప్రతీ రోజు ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడానికి, వారికి నైతిక విలువలు తెల్పుతూ వారికి విద్యా బుద్ధులు అందించుటకు ఎంత కష్టపడుతారో ఈ రోజు తెలిసిందని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో అత్యున్నతమైన వృత్తి అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కళంకం లేని, కల్మశం లేని వృత్తి అని, దేశాభివృద్ధికి ఉపయోగపడే లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్ లు మొదలగు వారిని అందించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయుల అంకిత భావంలో పని చేయడం వల్లనే తరగతి గదులలోని భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని సందేశమిచ్చారు. అనంతరం పాఠశాల బోధన, బోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ, ప్రిన్సిపాల్ శ్రీమతి సెలెన్ బారి, ఛైర్మన్ ఎంఏ హాది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థికి తీవ్ర గాయాలు







**బషీరాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజా రిపబ్లిక్)** బషీరాబాద్ జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు జరుగుతున్నాయి.పోటీలో పాల్గొనేందుకు తాండూర్ పట్టణంలోని వాల్మీకి నగర్ కు చెందిన సుశాంత్ అనే విద్యార్థి తాండూర్ మండలంలోని జిన్గుర్తి మోడల్ స్కూల్ తరపున క్రీడా పోటీలలో పాల్గొన్నడానికి వచ్చాడు.తన స్నేహితులతో కలిసి పాఠశాల ఆవరణంలోని రావి చెట్టు కింద నిల్చున్నాడు. ఆకస్మాత్తుగా ఉన్నట్టుండి చెట్టు కొమ్మ విరిగి విద్యార్థి తలపై పండింది.దాంతో తీవ్ర గాయలపాలయ్యాయి. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే చికిత్స నిమిత్తం తాండూర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి రిఫర్ చేసినట్టు వైద్యులు తెలిపారు.

# బొలెరో - ఆటో ఢీ...

## ఒకరు మృతి.7 మందికి తీవ్ర గాయాలు.




**అవుకు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ (న్యూస్ )** అవుకు మండలం చెర్లోపల్లె గ్రామ సమీపంలోని బొలెరో - ఆటో ఢీ కొన్న ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా 7మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల ను 108 వాహనం లో అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నులక రాముడు (55), మృతి చెందాడు . మరో 7 మందికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నుండి కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నారు





# మైల్వార్ లో పేకాట రాయుళ్ల పట్టివేత




**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న బషీరాబాద్ పోలీస్ వారికి మైల్వార్ గ్రామంలో డబ్బులు తో పేకాట ఆడుతున్నారు అనే నమ్మదగిన సమాచారం రావడంతో, వెంటనే పోలీస్ సిబ్బంది మైల్వార్ గ్రామానికి చెందిన బక్కప్ప ఇంటి వద్దకు వెళ్లగా, అక్కడ అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు 1) బక్కప్ప / గాలప్ప, 2) కందెనల్లి యాదయ్య / సాయప్ప, 3) గుండెపల్లి అశోక్ /చంద్రప్ప లు కలిసి బక్కప్ప ఇంటి ముందు గల ఖాళీ స్థలములో డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతుండగా, పోలీస్ వారు వాళ్ళని పట్టుకున్నరు. పేకాట కార్డ్స్ నీ స్వాధీనం చేసుకుని, వారిని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో హాజరు పరచారు. ఎస్ఐ నుమాన్ అలీ విచారణ జరిపి కేసు నమోదు చెయ్యడం జరిగింది. పేకాట రాయుళ్ల నుండి ఎంత మొత్తం లో డబ్బులు పట్టుకున్నారు అనే విషయం తెలియాల్సి ఉంది.

# నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ దగ్గర నారాయణి షాపింగ్ యాజమాన్యం నారాయణఖేడ్ పట్టణం లో రెండవ బ్రాంచ్ ఏర్పాటు చేసిన సందర్భంగా నూతన నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు లయాక్, గోపాల్,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ సంగప్ప,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు సతీష్ దేశ్ముఖ్, చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, సూర్య ప్రకాశ్ రెడ్డి,అనంతం మరియు వారి సోదరులు నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకున్న గ్రామస్తులు

**పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు - అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదు**

**గోవిందరావుపేటలో 20 ట్రాక్టర్ అడ్డుకున్న గ్రామస్తులు -నిన్న ఎర్ర మట్టి, నేడు ఇసుక రవాణా**





**యాలాల సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
ఆ మండలంలో నిన్న ఎర్రమట్టి అక్రమ రవాణా, నేడు అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తుంటే చూస్తూ ఉండలేని గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. వికారాబాద్ జిల్లా యాలాల మండలం లోని యాలాల, గోవింద్ రావు పేట్, విశ్వనాధ్ పూర్, సంగేమ్, బెన్నూర్, అగ్గనూరు, దేవనూరు తదితర గ్రామాల్లో ఇసుక అక్రమంగా తరలుస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలుసే జరుగుతుందా అనే అనుమానం కలుగుతుంది. ఇందిరమ్మ ఇంటి అవసరానికి రెండు ట్రాక్టర్ల ఇసుక అవసరం మొత్తానికి ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక అవసర పడుతుంది. కానీ ఇందిరమ్మ ఇంటికి ఇసుక అవసరమని పర్మిషన్ తీసుకుని తాండూర్, కొడంగల్, బంటారం ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఇసుక డంపు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయమై అధికారులకు గ్రామస్తులు ఫోన్ లో సంప్రదించగా అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడం తో గ్రామస్తులే
తమ గ్రామానికి నష్టం జరిగి ఆదాయానికి గండి పడుతుందని గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. యాలాల మండలం దౌలాపూర్ గ్రామంలో మొన్న ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తుంటే అడ్డుకున్న గ్రామస్తులు. నేడుగురువారం యాలాల మండలం గోవింద్ రావు పేట్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ను తరలించడానికి సుమారు ముప్పై ట్రాక్టర్ లను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ విషయం పై గ్రామస్తులు ట్రాక్టర్లను ఆపి అధికారులకు ఉదయం 7 గంటల లకు ఫోన్ సమాచారం ఇచ్చినా కూడా స్పందించలేదు. ఆ తర్వాత ఆలస్యంగా అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమతులు ఎన్ని ఉన్నాయి అని అడగగా ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ లతో సహా అక్కడినుండి పరారయ్యారు. పోలీసులు కొంత సమయం తరువాత అక్కడినుండి వెళ్ళిపోగా మళ్ళీ ట్రాక్టర్ లు ఇసుకను తరలించుటకు వచ్చారు. మళ్ళీ గ్రామస్తులు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆపి ఇసుక తరలించుటకు పర్మిషన్ లెటర్ చూయించమని అడిగితే నీళ్లు నమిలినారు. ఈ విషయమై ట్రాక్టర్ యజమానులకు గ్రామస్థులకు కొంత సేపు వాగ్వాదం జరిగింది. అనంతరం తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డికి ఫోన్ చేసి జరిగిన విషయం తెలుపగా యాలాల పోలీసులను అక్కడికి పంపి అనుమతులు లేని ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయమై గ్రామస్తులను సంప్రదించగా మేము అభివృద్ధి కి ఆటంకం కలిగించమని కానీ అభివృద్ధి పేరిట ఇసుకను అక్రమంగా తరలిస్తే అడ్డుకుంటామని రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారని, గ్రామపంచాయతీ కి గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని అలాగే ప్రభుత్వ ఖాజానాకు గండి కొట్టి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ఇక్కడినుండి తరలిస్తున్నారని వాపోయారు. అలాగే ఇతర గ్రామాల ట్రాక్టర్లకు ఇక్కడినుండి ఇసుక తరలించుటకు అధికారులు అనుమతులు ఇవ్వరాదనీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెంకటాపూర్ గ్రామంలో లైటింగ్ లోడ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఓవర్ లోడ్ సమస్యతో దీర్ఘకాలికంగా వేధిస్తున్న విద్యుత్ సమస్యను విద్యుత్ శాఖ ఏడి బి.రఘుపతి, ఎఈ ఎం.శ్రీనివాస్ పూర్తి స్థాయిలో పరిష్కరించారు. ఈ సందర్భంగా గురువారం రోజున వెంకటాపూర్ గ్రామంలో నూతన లైటింగ్ లోడ్ ట్రాన్స్ఫార్మర్ లను గ్రామస్తులతో కలిసి టెంకాయలను కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జి.దేవరాజం, లైన్మెన్ ఆర్.కుమారస్వామి, ఎస్ఎస్ ఆపరేటర్ జగదీష్, వెంకటాపూర్ గ్రామ శ్రీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ కటుకం రాజేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు, మాజీ సర్పంచ్ విట్టల్ రవీందర్ రెడ్డి, వీడిసి చైర్మన్ ద్యాగ గంగాధర్, గ్రామస్తులు మేకల నరసయ్య, కట్ట వెంకటేశం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాల సందర్శన




**రాయికల్ రురల్ సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
బిసి యస్ సి,యస్.టి రైట్స్ %ఽ% రాజ్యాధికార సాధన జెఏసి అద్వర్యంలో నేడు రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ మా భూమి రథ యాత్ర లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఒడ్డెలింగపూర్ లోని ప్రభుత్వ ఆస్పత్రి %ఽ% గిరిజన బాలికల మినీ గురుకుల హాస్టల్ నీ సందర్శించి సమస్యల ను గుర్తించడం జరిగింది. పిల్లలకు క్లాస్ రూమ్స్ మరియు డార్మెట్స్ లో సరైన వెంటిలేషన్ లేకపోవడం డార్మెట్స్ లోకి వర్షం వచ్చినప్పుడు వాటర్ రావడం లాంటి సమస్యలను గుర్తించడం ,ఆసుపత్రి లో 74 వేల ప్రజలకి కేవలం 4 పడకల ఆసుపత్రి స్టాఫ్ సరిపోకాపోవడం చికిత్స ఆలస్యం అవ్వడం కష్టంగా మారింది ఈ విధమైన సమస్యని గుర్తించడం జరిగింది . చివర్లో పిల్లలతో మాట్లాడి భారత రాజ్యాంగ పీఠిక ను చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మనాల కిషన్,జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్,శ్రీనివాస్,శివ, అశ్రఫ్ జీవన్, స్వామి రామ్,లక్ష్మణ్ మరియు స్థానిక జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

**మల్లాపూర్ సెప్టెంబరు 18 (రిపబ్లిక్ న్యూస్)**



మెట్‌పల్లి మండలం చింతల పేట్ గ్రామ మాజీ సర్పంచ్ తోట్ల చిన్నయ్య యాదవ్ గారి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా గురువారం ఆయనను అఖిలభారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమార్ మల్లేష్ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్, పరామర్శించారు. ఆయన తండ్రి మరణానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంఘ గంగారాజం యాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి బండారి వెంకటేష్ యాదవ్, విఎస్ ఎస్ చైర్మన్ కలుసాని రాజన్న యాదవ్ , కారోబార్ సుధాకర్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్ యాదవ్, ఎట్టం మల్లేష్ యాదవ్, సతీష్ యాదవ్, డా.రాజగంగరాజం యాదవ్, అలిశెట్టి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న, జహీరాబాద్ ఎంపీ,సురేష్ కుమార్ శేట్కర్,నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ దగ్గర నారాయణి షాపింగ్ యాజమాన్యం నారాయణఖేడ్ పట్టణం లో రెండవ బ్రాంచ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఈరోజు నూతన నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాటు శంకరయ్య స్వామి %pcc% సభ్యులు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, అశోక్ రెడ్డి %pacs% ఛైర్మెన్, అనంతం మరియు వారి సోదరులు నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్య బృందం తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక.

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 18(రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనుచున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పిడి క్రిష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు,గ్రామపెద్దలు అభినందించారు.



# తిరుమలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్



**( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ : 18 తిరుమల**
నిన్నటి దినం తిరుమలకు విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ గారిని ఉమ్మడి చిత్తూరు జిల్లా చెందిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, వి.రాజ్ కుమార్, మునీంద్ర నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు . అనంతరం గవర్నర్ గారితో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా టీటీడీ నందు ఉన్న అన్ని షాపింగ్ కాంప్లెక్స్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలని టీటీడీలో వివిధ శాఖల్లో రిటైర్డ్ అయిన పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు ఎక్కువ శాతం వారిని తీసుకోవాలని గవర్నర్ గారిని కోరడంతో అందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో వీటిపై ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతమ్మ ,సత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు



**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల రాయికల్ పట్టణంలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో దోమలు వృద్ధి చెందకుండా పట్టణంలో నీరు నిలువ ఉన్న మాదిగకుంట, విరపూర్, క్లబ్ రోడ్డు ప్రాంతాల్లో యూత్ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఆయిల్ బంతులను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వడ్నాల రజిత ,యువ చైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**నాగల్‌గిద్ద గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛంధ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్**
నాగల్గిద్ద మండలం లో ని మోడల్ స్కూల్ లో కానిసం వాటర్ ఫెసిలిటీ లేక గాథ 10 రోజుల నుండి హాస్టల్ లో నివాసం ఉన్న విద్యార్థీనులకు స్నానం చేయటానికి కాని మోహం కడుక్కోడనికి కూడా నీరు లేక వర్షపు నీళ్లతో స్నానం చేయటం , మోహం కడిగ్యరాణి విద్యార్థినులు చెప్తున్నారని బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ శేరికార్ చెప్పారు. ఇంతకు ముందు ఇదే పాటశాల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ అయింది, మల్లి భోజనం లో పురుగులు వస్తున్నాయ్ అని విద్యార్థులు చెప్పినట్టు అరుణ్ రాజ్ శేరికార్ చెప్పారు, ప్రభుత్వం పట్టించుకునే స్థాయిలో లేదని , ఇదే దొరనిలో వెళితే తప్పకుండ విద్యార్థుల కోసం ధర్నా చేయటానికైనా బీజేపీ వెనకాడదని అరుణ్‌రాజ్ తెలిపాడు , మండలాధ్యక్షులు రాజశేఖర్ పాటిల్, యువాధ్యక్షుడు రమేష్ , నాగశెట్టి పటేల్, సురేష్ చాప్టే లు పాల్గొన్నారు




# దేశం వెలుగుతుందని చెప్తున్న పాలకులు, పేదరికం ఎందుకుందో సమాధానం చెప్పాలి

**- రైతులకు యూరియా కూడా ఇవ్వలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**- అధికార దాహం తప్ప ప్రజల బాధలు పట్టించుకోని బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు**

**- భారీ వర్షాల మూలంగా నష్టపోయిన రైతులకు, బాధితులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వని బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
సిపిఎం చెన్నూరు మండలం ప్రథమ మహాసభ కరిమ అధ్యక్షతన చెన్నూర్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా సంకే రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ... అమెరికా ట్రంప్ కు భయపడి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, భారతదేశంలోకి అమెరికా నుంచి ఎలాంటి సుంకాలు లేకుండా పత్తి, పాలు, చికెన్, సోయాబీన్ దిగుమతి చేసుకోవడానికి అంగీకరించడం జరిగింది. దీనివలన రాబోయే కాలంలో రైతులు తమ పంటలను అమ్ముకోలేక అప్పుల పాలై వ్యవసాయాన్ని వదులుకొని కూలీలుగా మారే ప్రమాదం ముంచుకు వస్తుంది. స్వదేశీ నినాదం జపం చేస్తున్న అర్ ఎస్ ఎస్, బిజెపి ఆచరణలో విదేశాలకు ఊడిగం చేయడం జరుగుతుంది. దేశాన్ని, రాష్ట్రాన్ని చాలా అభివృద్ధి చేసామని చెప్పుకుంటున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు 100 కోట్ల జనాభా పేదరికంలో మగ్గడానికి కారకులేవ్వరో చెప్పవలసిన బాధ్యత వారి పైన ఉంది. ఈ ప్రభుత్వాలకు రైతులు పంటలకు వేసే యూరియా కోసం రోజుల తరబడి పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న
కనీసం మీ కంటికి కనిపించడం లేదా? సకాలంలో రైతులకు యూరియా ఇవ్వలేని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు అధికారంలో ఉండే నైతిక హక్కు లేదు. భారీ వర్షాలతో వచ్చిన వరద మూలంగా పంట చేన్లు మునిగిపోయి, రోడ్లు తెగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే, తెగిపోయిన రోడ్డును మరమ్మత్తులు చేయడానికి ఒక తట్ట మట్టి కూడా పోయలేకపోయారు. నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేకపోయరు. ఇదేనా మీ ప్రభుత్వాల పరిపాలన విధానం అని చెప్పి బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలను సిపిఎం ప్రశ్నిస్తోంది, తెలిపారు. అత్యంత వెనుకబడి ఉన్న చెన్నూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాలకు చేతులు రావడం లేదు, ఒకవైపు పేదరికాన్ని పెంచుతున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారు. ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, యువత, ఆదివాసీలు, రైతులు చేస్తున్న పోరాటాలను నిర్బంధాలతో అణిచివేస్తున్నారు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు మార్చుకోకుంటే ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే కాలంలో ఉద్యమాలు ఉధృతం చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బోడంకి చందు, పాయిరాల రాములు, కరిమా,




నాగజ్యోతి, సరిత, నగేష్, బొందయ్య, రమాదేవి, కృష్ణమ చారి, అనిల్, కమల, దుర్గమ్మ, మధు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చెన్నూర్ మండలం సిపిఎం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**నూతన చెన్నూర్ మండల కమిటీ ఎన్నిక**
20 మంది శాఖ కార్యదర్శులతో కమిటీ ఎన్నిక,బొడెంకి చందు సీపీఎం చెన్నూర్ మండల నూతన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.



# దసరా సెలవులలో మీ పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవలసిందిగా విజ్ఞప్తి

**- కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, కల్హేర్ సెప్టెంబర్ 18రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు తప్ప పండుగ సెలవులు వస్తున్న సందర్భంగా తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు అనేది చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే వర్షాలు పడి కుంటలు చెరువులు నేటితో నిండి ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోండి స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి కదా అని ఆ చిన్నారుల చేతుల్లో పెడితే గుర్తుతెలియని వ్యక్తులు చాలా పనులు చేస్తుంటారు కదా వారే సైబర్ నేరగాళ్లు ఆ సైబర్ నేరగాళ్లతో తగు జాగ్రత్తలు తీసుకోండి మోస పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసువారి విజ్ఞప్తి

# సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు..

## ఎలాంటి ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు లేవు



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** నేడు (శుక్రవారం) ఉదయం 10.00 గం.లకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగాలతో కలిసి "ఛలో మెడికల్ కాలేజ్" పేరుతో నంద్యాల జిల్లాలోని మెడికల్ కాలేజీ దగ్గరకు ర్యాలీగా వెళ్లి, అక్కడి వాస్తవ పరిస్థితులను మీడియా ద్వారా ప్రజలకు వివరించే కార్యక్రమంనకు నంద్యాల జిల్లా పోలీసు వారు ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదు. ఎందుకంటే నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు ఈనెల 30వ వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంలో, వైఎస్సార్సీపీ నాయకులు నంద్యాల మెడికల్ కాలేజీలో చేపట్టదలచిన ఆందోళన కార్యక్రమం పరీక్షల నిర్వహణకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నది. అంతే కాకుండా సదరు కార్యక్రమము విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అందువల్ల, నేడు (శుక్రవారం) నంద్యాల మెడికల్ కాలేజీ వద్ద ఏ విధమైన సమావేశాలకు అనుమతి ఇవ్వబడదు. అదనంగా, పోలీస్ చట్టం సెక్షన్ 30 అమలులో ఉన్నందున ఏవైనా గుంపులు, ర్యాలీలు లేదా ప్రదర్శనలకు అనుమతి లేదు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోబడతాయి.

# ఉద్యోగస్థులు పలు సమస్యలు తెచ్చిపెట్టిన స్త్రీ శక్తి సర్వీస్

## -ఆత్మకూరు డిపో మేనేజర్‌కి వినతి పత్రం




**ఆత్మకూరు సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** స్త్రీ శక్తి సర్వీస్ మొదలైన నాటి నుండి ప్రయాణికుల రద్దీ పెరిగి, రోజువారి ఉద్యోగస్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆత్మకూరు మండలంలోని బైర్లూటి గ్రామంలో వైద్యావిద్యాశాఖకు చెందిన ఉద్యోగస్థులు కొన్ని సంవత్సరాలుగా ఆయా శాఖల్లో తమసేవలను అందిస్తున్నారు. అయితే వారికి రవాణా విషయమై శ్రీ శైలం బస్సులకు మాత్రమే స్టేజీఉన్నందున, కనీస ఆటో సదుపాయంలేనందున వీరంతా ప్రతిరోజు ఉదయం 8-9 గంటలమధ్యలో శ్రీశైలం బస్సుల ద్వారా తమ విధి నిర్వాహణ స్థానాలకు చేరుతున్నారు. అయితే స్త్రీ శక్తి (ఫ్రీ) బస్సులకారణంగా కనీసం నిలబడి ప్రయాణించడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. గురువారం వీరంతా కలిసి ఆత్మకూరు డిపో మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనికి వెంటనే స్పందించిన డిపో మేనేజర్ కర్నూలు, నంద్యాల, ఎమ్మిగనూరు డిపో బస్సులకు బైర్లూటి స్టేజీ ఉందని-ఎంప్లాయ్ ప్రయాణం విషయంలో ఎటువంటి ఇబ్బంది కలిగించరాదని తెలియజేశారు.

# శ్రీశైల దేవస్థానం నూతన చైర్మన్ గా ఎంపికైన పోతుగుంట రమేష్ నాయుడును అభినందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రం లోని రెండవ ప్రముఖ దేవాలయంగా అభివృద్ధి చెందిన శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి పాలకమండలి చైర్మన్ గా ఎంపికైన పోతుగుంట రమేష్ నాయుడుకు గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన రమేష్ నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైల దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా నియమిచడం మంచి పరిణామం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మొదటి నుంచి రమేష్ నాయుడు ఆర్ ఎస్ ఎస్ లో చురుకైన కార్యకర్త, ఆర్ ఎస్ ఎస్ అనుబంధ విభాగాల్లో బాధ్యతగా పనిచేస్తూ నంద్యాల జిల్లా బీజేపీ ఇంచార్జీగా ప్రస్తుతం రమేష్ నాయుడు పనిచేస్తున్నారు. రమేష్ నాయుడు పర్యవేక్షణలో శ్రీశైల పుణ్య క్షేత్రం అభివృద్ధిలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# భయపడవద్దు ఆధుకుంటాం

## హరివరం గ్రామ వరద నీటి బాధితులకు ఎంపీ బైరెడ్డి శబరి భరోసా.

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా రిపబ్లిక్):** శబరమ్మా మా ఊరును వరదనీరు చుట్టు ముట్టింది, మా ఇళ్లలోకి వరద నీరు చేరింది మమ్మల్ని ఆదుకోవాలని వరద భాధితులు ఫోన్ ద్వారా వరద నీటి ప్రవాహం, ఇళ్లలోకి వరద నీరు చేరిన దృశ్యాలు వీడియో కాల్ ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తెలుపడంతో వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి వరద బాధితుల వద్దకు పంపింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో గురువారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిచింది. దీంతో వరద నీరు భారీగా వచ్చి హరివరం గ్రామ ఎస్ సి కాలనీని చుట్టు ముట్టి ఇళ్లలోకి వరద నీరు చేరి నిరుపేదలకు చెందిన ధాన్యం, తిను బండారాలు, బట్టలు, వస్తువులు తడిచిపోయాయి. కొన్ని వరద నీటిలో కొట్టుకుపోయాయి. బాధితులకు దిక్కుతోచక వెంటనే గ్రామానికి చెందిన పెద్ద చంద్రుడు, చెన్నయ్యలు గురువారం తెల్లవారుజాముననే నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వీడియో కాల్ ద్వారా ఫోన్ చేయగా ఆమె వెంటనే స్పందించి వరద ప్రవాహాన్ని, ఉధృతిని వీడియో కాల్ ద్వారా చూసి మీరు భయపడవద్దు, అధికారులు మీ వద్దకు వచ్చి సహాయ కార్యక్రమాలు చేస్తారన్న భరోసా ఇచ్చి వెంటనే అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి హుటా హుటిన హరివరం గ్రామానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపి వరద భాదితులకు అండగా నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంటనే ఫోన్ ద్వారా స్పందించి అధికారులను పంపడం పట్ల గ్రామస్తులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# భూ సేకరణ ప్రక్రియలోని పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల,సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలో వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ, ఆర్డీఓలు, సంబంధిత మండల తహసీల్దార్లు, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సామాజిక మౌలిక సదుపాయాల విస్తరణలో భూసేకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో రైతులు, అసైన్‌దారులతో సమన్వయం చేసుకొని స్పష్టమైన నివేదికలు పంపాలని జాయింట్ కలెక్టర్, సంబంధిత రెవిన్యూ అధికారులను ఆమె ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో కుసుం ప్రాజెక్టు కోసం మిద్తూరులో 162 ఎకరాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల కోసం రుద్రవరం, చాగలమరి, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో కలిపి 315 ఎకరాలు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ కోసం డోన్, బేతంచర్లలో 2,860 ఎకరాలు, ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు కోసం సుగాలిమెట్టలో 49 ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి, పెట్టుబడులు, పరిశ్రమలు సజావుగా సాగేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. పరిశ్రమలతో పాటు విద్యా, సంక్షేమ రంగాలు ముందుకు సాగాలంటే సమయపాలనతో, సమన్వయంతో అధికారులు పనిచేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, నాగజ్యోతి, సంబంధిత మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవాలపై అవగాహన




**చౌడేపల్లి సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్** పోషణ మాస ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు పోషణ మాసోత్సవాలు జరుగుతున్నాయని ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. ఈ మాసోత్సవాల సందర్భంగా చౌడేపల్లి 3 అంగన్వాడి సెంటర్ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల లో అనీమియా, లోప పోషణ నివారించవచ్చు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎర్ర రక్త కణాలు ఎక్కువగా ఉంటాయన్నారు అందువలన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు చిన్న పిల్లలలో లోప పోషణ నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం పోషక విలువలను గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో ఏసీ డిపిఓ సుజాత, సూపర్వైజర్స్ సులోచన, రాధ, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ

## : జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ





**చౌడేపల్లి సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్** జిల్లాలోని రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు గురువారం స్థానిక సచివాలయం సమీపంలోని రైతు సేవా కేంద్రంలో ఆయన యూరియా పంపిణీ చేపట్టారు మండలంలోని 12 రైతు సేవా కేంద్రాల్లో 1470 యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు వివరించారు చౌడేపల్లి, చారాల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో 125 క్లస్టర్ల లోని 329 రైతు సేవ కేంద్రాలలో 20400 బస్తాలను పంపిణీ చేయడం అయినదని తెలిపారు. ఈనెల 8న 328 రైతు సేవ కేంద్రాలలో45000 బస్తాలను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. గతంలో 45 వేల హెక్టార్లు పంటకు దాదాపు 14 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడమైనది ప్రస్తుతము దాదాపు 22 వేల హెక్టార్లకు ఇప్పటికే 13 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసామన్నారు. ప్రస్తుతము జిల్లాకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు. నాలుగవ తరం ఎరువులైన నానో యూరియా 500 మిల్లీలీటర్లు ఒక యూరియా బస్తాకు సమానమని దీని ధర రూ. 225లు మాత్రమే అని తెలిపి ఎరువుల దుకాణాల్లో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నదని దీనిని వాడడం వలన భూమి నీటి కాలుష్యం నివారించడంతోపాటు నత్రజని మొక్కలు సమర్థవంతంగా ఉపయోగించుకుంటాయని తెలిపారు. రైతులు కొత్తతరం ఎరువులకు అలవాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్, వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, ఏఈఓ శివ శంకర్, సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 6.29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## గోరుకలు రిజర్వాయర్ రక్షణ పనులు నాణ్యతతో చేపట్టండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**పాణ్యం ప్రతినిధి సెప్టెంబర్ 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్).** పాణ్యం నుండి గోరుకల్ రిజర్వాయర్ వరకు 6.29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారి పనులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం పరిశీలించారు. కొండజుటూరు, గోరుకల్ , ఎస్ కొట్టాల, దుర్వేసి గ్రామాలను కలుపుతూ 13.125 కి.మీ. పొడవున 6.29 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తయిన రహదారి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణం వల్ల 4 గ్రామాలకు సులభ రవాణా సౌకర్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు సంబంధించి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రహదారి పనులు నాణ్యత ప్రమాణాలకు లోబడి, సమయానికి పూర్తయ్యేలా అధికారులు కృషి చేసారన్నారు.

అనంతరం గోరుకల్లు రిజర్వాయర్ బండ్ పై చేపట్టిన రక్షణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు 2.5 కోట్ల రూపాయల నిధులు డి యమ్ ఫ్ ద్వారా మంజూరయ్యాయని, అందులో ఇప్పటివరకు 60 లక్షల రూపాయల విలువైన పనులు పూర్తయ్యాయని ఎస్ఆర్బిసి ఎస్ఈ శుభకుమార్ కలెక్టర్ కు నివేదించారు. రిజర్వాయర్ బండ్ పై రక్షణ పనులు పూర్తయితే నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, సాగు అవసరాలు తీర్చడంతో పాటు స్థానికులకు త్రాగునీటి సౌకర్యం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు, సాగు నీరు, రవాణా సౌకర్యాలు కల్పించడమే ఈ పనుల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల అమలులో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా త్వరితి గతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా మార్చాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ -2025 బ్రోచర్ ఆవిష్కరణ

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల,సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ - 2025 బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆవిష్కరించారు. గురువారం తన చాంబర్ లో మున్సిపల్ కమిషనర్ శేషన్న, హౌసింగ్ పిడి శ్రీహరి గోపాల్ తో కలిసి అంగీకార్ బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి అర్హత గల కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక ఆధార్, రేషన్ కార్డు కలిగి, NBM పోర్టల్‌లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి PMAY(U)-NTR Nagar పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 1.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు కలిపి 2.5 లక్షల రూపాయల సబ్సిడీ అందిస్తున్నాయని కలెక్టర్ చెప్పారు.

దేశంలో ఒక్క అర్హుడైనా ఇల్లు లేకుండా ఉండకూడదన్న సంకల్పంతో అంగీకార్ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. సెప్టెంబర్ 4న ఢిల్లీలో జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, PMAY(U) 2.0 ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంలో సెప్టెంబర్%-%అక్టోబర్ నెలలను "హౌసింగ్ నెలలు"గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంగీకార్ %-% 2025 ప్రచారంలో భాగంగా ఇల్లు లేని పేదలను గుర్తించి గృహ యజమానులుగా చేయడం, బ్యాంక్ లోన్ సౌకర్యం కల్పించడం, రిజిస్ట్రేషన్ చేయించడం, PM Surya Ghar Muft Bijli Yojanaలో లబ్ధిదారులను ప్రోత్సహించడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ప్రధాన అంశాలుగా కొనసాగనున్నాయని కలెక్టర్ వివరించారు.

# నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘానికి జాతీయ స్థాయి ఉత్తమ శాఖ పురస్కారం

## దక్షిణ భారత దేశం నుండి పురస్కారానికి ఎంపికైన ఏకైక జిల్లా

### జిల్లా శాఖ తరపున పురస్కారం అందుకున్న డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డి,డాక్టర్ రోహిణి విజయ్




**నంద్యాల,సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** ఢిల్లీలో ఇండియా కాన్స్టిట్యూషన్ క్లబ్ వేదికపై గత ఆదివారం జాతీయ ఫిజియోథెరపీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మూడవ జాతీయ సదస్సులో నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్ట్ ల సంఘానికి, ఫిజియోథెరపీ పై ప్రజా అవగాహన కార్యక్రమాలు,రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు,ఉచిత శిబిరాలు నిర్వహించినందుకు, జాతీయస్థాయి ఉత్తమ జిల్లా శాఖ పురస్కారం అందించారని నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం కోశాధికారి జగదీశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో ఆరు పురస్కారాలు అందించగా, దక్షిణ భారతదేశంలో ఈ పురస్కారానికి ఎంపికైన ఏకైక జిల్లా నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం కావడం విశేషం. ఈ పురస్కారాన్ని పార్లమెంట్ సభ్యులు బన్సూరి స్వరాజ్, రాజీవ్ భరద్వాజ్, జాతీయ ఫిజియోథెరపీ సంఘం అధ్యక్షులు డాక్టర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా నంద్యాల జిల్లా శాఖ తరపున డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డి, డాక్టర్ రోహిణి విజయ్ స్వీకరించారు. సదస్సుకు హాజరైన పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ రోహిణి విజయ్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సదస్సుకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. డాక్టర్ శివ బాలి రెడ్డి మాట్లాడుతూ ఎలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ యజ్ఞ శుక్ల ఎన్. సి.ఎ.హెచ్.పి. 2021 యాక్ట్ ప్రకారం ఫిజియోథెరపిస్టులు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోవచ్చని ఈ సదస్సులో ప్రకటించారని తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ శివ బాలి రెడ్డి ఫిజియోథెరపీ చికిత్సలో సైకాలజీ పాత్ర పై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. డాక్టర్ రోహిణి విజయ్ ఈ సదస్సులో ఒక వైజ్ఞానిక చర్చా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘ గౌరవ సలహాదారు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ జాతీయస్థాయి ఉత్తమ జిల్లా శాఖ పురస్కారం అందుకున్న నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజా అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డిని, జాతీయ సదస్సులో వైజ్ఞానిక చర్చా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రోహిణి విజయ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఏ.ఎస్ సేవలు ఎనలేనివి



బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ దంపతులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు..

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఏ.ఎస్ సేవలు ఎనలేనివని వక్తలు పేర్కొన్నారు. గురువారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో అనంతపురం జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఎఫ్ఎస్ఓ జి.రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ తన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన జిల్లా కలెక్టర్ తో ఉన్న అనుబంధంను గుర్తుచేసుకున్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ గా పనిచేయడం జీవితంలో మరచిపోలేనిదన్నారు. ఇక్కడ పనిచేసిన సమయంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి నుంచి ఎంతో విలువైన జ్ఞాపకాలను తీసుకుని వెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో తనకు 8 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. ఆయన నుంచి చాలా నేర్చుకోవడానికి అవకాశం దొరికిందన్నారు. జిల్లాకు ఆయన చేసిన సేవలను, కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. బాపట్లలో బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ కు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన సహకారం తనకు కూడా అందరూ అందించాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ జిల్లాకు చేసిన సేవలు మరచిపోలేనివన్నారు. జిల్లాలో అనేక ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశారని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, ఎన్నో కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్ఓ, ఆర్డీఓలు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి, పలువురు జిల్లా అధికారులు బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ దంపతులకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు ఘనంగా సన్మానించారు. తదనంతరం బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ దంపతులతో గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, మల్లికార్జునరెడ్డి, సిపిఓ ఆశోక్ కుమార్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, డిఆర్డిఏ పిడి శైలజ, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి నాగమణి, హౌసింగ్ పిడి శైలజ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డీపీఓ నాగరాజునాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిస్ట్రిక్ మిషన్ వాత్సల్య %డ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, రియాజుద్దీన్, తహసీల్దార్ హరికుమార్, పలువురు తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com